హాష్ ఆయిల్ ముఠా అరెస్ట్

రూ.11 లక్షల విలువ చేసే ఆయిల్ స్వాధీనం

ముగ్గురు నిందితులు రిమాండ్

వివరాలు వెల్లడించిన మేడ్చల్ జోన్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు

పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న మేడ్చల్ జోన్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు, తదితరులు

కుత్బుల్లాపూర్, మార్చి 31 : హాష్ ఆయిల్ విక్రయించేందుకు యత్నించిన ఓ ముఠాను బాలానగర్ ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి సుమారు రూ.11 లక్షల విలువ చేసే హాష్ ఆయిల్‌తో పాటు ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ జోన్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు వివరాలు వెల్లడించారు. ఏపీ విశాఖపట్నం ప్రాంతానికి చెందిన గొల్లు కుమార స్వామి(21) గత కొన్నెళ్ల కిందట నగరానికి వలస వచ్చి గండిమైసమ్మ ప్రాంతంలోని కోల్టాస్ ఫార్మా కంపెనీలో మెకానిక్‌గా పని చేస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బును సంపాదించాలనే అత్యాశతో మార్కెట్‌లో గంజాయి, హాష్ ఆయిల్‌కు డిమాండ్ ఉందని తెలుసుకున్నాడు. ఈ రంగంలో గతంలో నేరస్తుడైన విశాఖపట్నంకు చెందిన తన స్నేహితుడైన కోడి అజయ్ కుమార్‌కు ఫోన్ చేసి తనకు హాష్ ఆయిల్ కావాలని, అందుకు తూనిలోని నాగేశ్వరరావు అలియాస్ నాగు నుంచి తీసుకురావాలని సూచించాడు. దీంతో అజయ్ తన మరో ఇద్దరు స్నేహితులైన లోకవరపు స్వామి, గణేశ్‌లతో కలిసి ఈ నెల 29న పల్సర్ బైక్‌కు నగరానికి దిగుమతి చేసుకున్నారు. ఈ నెల 30న దానిని చిన్నచిన్న ప్యాకెట్లలో వేర్వేరు చేసి కావాల్సిన వారికి ఇచ్చేందుకు గండిమైసమ్మ ఏరియా ప్రాంతానికి చెందిన విక్రయదారుడు మిత్ కుమారస్వామిని కలుసుకొనేందుకు కుమారస్వామి, స్వామిగణేశ్, కోడి విజయ్‌కుమార్, ముగ్గురు కలిసి హాష్ ఆయిల్‌ను తమ ద్విచక్ర వాహనంలో పెట్టుకొని వెళ్తుండగా మార్గమధ్యలో అప్పటికే ఎస్ఓటీ టీం పోలీసులు మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా వారికి పట్టుబడ్డారు. వారి వద్ద లభించిన హాష్ ఆయిల్‌ను, బైక్‌తో పాటు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

దొంగలు బాబోయ్ దొంగలు

మొన్న ఇంట్లోకి చొరబడి..

నేడు నడిరోడ్డుపై కారుకు అడ్డు తిరిగి

బంగారు ఆభరణాలు లాక్కొని దొంగలు పరార్

భయభ్రాంతులకు గురవుతున్న రాజేంద్రనగర్ వాసులు



బండ్లగూడ, మార్చి 31 : రాజేంద్రనగర్‌లో మళ్లీ దోపిడీ దొంగల ముఠాలు విరుచుకుపడుతున్నాయి. పట్టపగలు, నడిరోడ్డుపై తమ ప్రతాపం చూపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆదివారం మధ్యాహ్నం అటుగా వెళ్తున్న ఒక కారును నడిరోడ్డుపై అడ్డుకున్న గుర్తుతెలియని దుండగులు కారులో ప్రయాణిస్తున్న వ్యక్తిని చితకబాది, అతడి ఒంటిపై ఉన్న బంగారు నగలను దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళితే... సన్‌సిటీకి చెందిన కన్నయ్య లాల్ స్వీట్‌షాప్ నిర్వహిస్తాడు. ఆదివారం మధ్యాహ్నం తన కారులో అత్తాపూర్ మీదుగా ప్రయాణిస్తుండగా అతడిని కొంత మంది గుర్తుతెలియని దుండగులు వెంబడించారు. పీవీ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెంబర్ 182 వద్దకు రాగానే, దుండగులు కన్నయ్యలాల్ కారును అడ్డగించారు. దీంతో కారు దిగిన కన్నయ్యలాల్‌ను హెల్మెట్‌లతో విచక్షణారహితంగా చితకబాది, అతడి ఒంటిపై ఉన్న నాలుగు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. జనాల మధ్యనే జరిగిన ఈదాడి నుంచి తేరుకునేలోపే దుండగులు అక్కడి నుంచి జారుకున్నారు. నడిరోడ్డుపై జరిగిన ఈ ఘటనతో వాహనదారులు, స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, వివరాలు సేకరించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత నెల 30న ఉప్పర్‌పల్లి ప్రాంతంలో ఓ వృద్ధురాలు ఉదయం 6గంటల సమయంలో ఇంటిముందు ముగ్గువేసి లోపలికి వెళ్లగానే గుర్తుతెలియని ఓ మహిళ ఇంట్లోకి చొరబడి వృద్ధురాలిపై దాడిచేసి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లింది. స్థానికంగా జరుగుతున్న వరుస దోపిడీలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా పోలీసు అధికారులు స్పందించి దోపిడీ దొంగల ముఠాలపై నిఘా పెట్టాలని, పట్టపగలే రోడ్లపై దారిదోపిడీలు జరగకుండా విజిబుల్ పోలీసింగ్‌తో పాటు పోలీసు గస్తీని పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

కరెంటు వైర్ల దొంగలు రిమాండ్

చోరీలకు పాల్పడిన నిందితులు

దుండిగల్, మార్చి 31 : నిర్మాణంలో ఉన్న ఇండ్లలోని కరెంట్ వైర్లను దొంగిలిస్తున్న ముఠా సభ్యులను బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.90వేల విలువ చేసే విద్యుత్ వైర్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని శేరిలింగంపల్లి పరిధి, మియాపూర్‌లోని న్యూకాలనీకి చెందిన డ్యాన్స్‌మాస్టర్ సింగిడోలు రమణ(27), మహబూబ్‌నగర్ జిల్లా, కేశంపేటవాసి, మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలోని గుడిసెల్లో నివాసముండే ఆటోడ్రైవర్ దుడ్డు రుకు బాలకృష్ణ(25), అదే ప్రాంతంలో నివాసముండే రోజు వారి కూలీ సిరి రమేశ్(33), స్నేహితులు. వీరు ముగ్గురు ముఠాగా ఏర్పడ్డారు. గత కొంతకాలంగా ఇటువంటి చోరీలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో వారం రోజుల కిందట నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్, బాచుపల్లి కాసానికొసల్యకాలనీల్లో నిర్మాణంలో ఉన్న ఇండ్లలో నుంచి కరెంట్‌వైర్లు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీంతో సీఐ ఉపేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారు. దీంతో వారినుంచి రూ.90వేల విలువ చేసే కరెంట్ వైర్లను స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు.

జోగులాంబ ఆలయంలో మీనా రామనాథన్ పూజలు

సిటీబ్యూరో, మార్చి 31(నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ మీనా రామనాథన్ ఆదివారం అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని సందర్శించారు. పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జోగులాంబను దర్శించుకున్నారు.

జవాన్ విష్ణు మరణం బాధాకరం

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్

సుల్తాన్‌బజార్, మార్చి 31 : యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ కళాశాల పూర్వ విద్యార్థి సీఆర్‌పీఎఫ్ జవాన్ ఆదివారం వీర మరణం పొందడం బాధాకరమని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం వేపూర్ గ్రామానికి చెందిన విష్ణు మాసబ్ ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో 2019 బ్యాచ్‌లో ఎంఎస్సీ ఫిజిక్స్ చదివారని, ఎంతో చురుకుగా ఉండే వారని అన్నారు. బార్డర్‌లో జరిగిన కాల్పుల్లో మృతి చెందిన జవాన్ విష్ణు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. జవాన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్, అధ్యాపక బృందం, విద్యార్థులు నివాళులర్పించారు.

మోసకారి.. కానిస్టేబుల్

ఎంబీఏ సీటు, ఉద్యోగం పేరిట

రూ.9.75 లక్షలు వసూలు

బాధితురాలి ఫిర్యాదు మేరకు

కేసు నమోదు

వెంగళరావునగర్, మార్చి 31 : నగరంలోని టాప్ పది కళాశాలల్లో ఎక్కడైనా ఎంబీఏ సీటు, 15 రోజుల్లో అమెజాన్‌లో మంచి ఉద్యోగం, జేఎన్‌టీయూలో సబ్జెక్ట్ సంబంధించి రీ కరెక్షన్ చేయిస్తానంటూ నమ్మించి రూ.9.75 లక్షలు కాజేసిన టీఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్‌పై ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. హైకోర్టు యానిట్స్‌లో పనిచేసే బి.నరేందర్ టీఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ జీఎస్‌పీఎఫ్-98 బ్యాచ్ వాట్సాప్ గ్రూప్‌లో టాప్-10 కళాశాలల్లో ఎక్కడైనా ఎంబీఏలో సీటు ఇప్పిస్తానంటూ తన ఫోన్ నంబరుతో పోస్టు పెట్టాడు. దీంతో హయాత్‌నగర్ సమీపంలోని వెంకటాద్రినగర్‌కు చెందిన బి.అరుణ వాట్సాప్ గ్రూప్ ద్వారా కానిస్టేబుల్ బి.నరేందర్‌ను సంప్రదించగా.. అమీర్‌పేటలోని సత్యం థియేటర్ వద్ద ఉన్న తన కార్యాలయానికి రావాలని సూచించాడు. అక్కడికి వెళ్లి కలిసిన అరుణ తన కుమారుడు మనోజ్ కుమార్‌కు మంచి కళాశాలలో సీటు ఇప్పించాలని కోరింది. అందుకు నరేందర్ రూ.2.80 లక్షలను అతడి కోడలు కె.సరిత అకౌంట్‌కు బదిలీ చేయించుకున్నాడు. మరోసారి బాధితులకు నరేందర్ ఫోన్ చేసి అమెజాన్‌లో ఓ జాబ్ ఉన్నదని రూ.2.80 లక్షలు ఇస్తే 15 రోజుల్లోనే ఆఫర్ లెటర్ ఇప్పిస్తానని చెప్పాడు. అంతటితో ఆగకుండా జేఎన్‌టీయూలో సబ్జెక్ట్ రీకరెక్షన్ చేయిస్తానని ఎవరైనా ఉంటే చెప్పామని సూచించాడు. అందుకు బాధితురాలు అరుణ తన రెండవ కుమారుడి సబ్జెక్ట్ రీకరెక్షన్ చేయించాలని చెప్పి రూ.4.15 లక్షలను మూడోసారి నిందితుడు నరేందర్ కోడలి ఖాతాకు బదిలీ చేసింది. ఇలా మొత్తం రూ.9.75 లక్షలు కాజేశాడు. 8 నెలలు గడిచినా ఒక్క పని జరగకపోగా డబ్బులు తిరిగి ఇవ్వమని అడితే కాలం వెళ్లదీస్తుండటంతో బాధితురాలు మోసపోయామని గ్రహించి ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జలమండలి ఉద్యోగిపై దాడి

బండ్లగూడ, మార్చి 31 : మంచినీటిని వృథా చేయకూడదని తెలిపిన ఓ వాటర్ లైన్‌మెన్‌పై దాడిచేసిన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడు జగదీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. జలమండలిలో వాటర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న జగదీశ్ అదివారం మంచినీటిని సరఫరా చేస్తూ బస్తీల్లో గస్తీ తిరుగుతున్నాడు. ఇంతలో ఓ మహిళ ఇంటి ముందు నీటిని చల్లుతూ వృథా చేస్తూ కనిపించింది. గమనించిన జగదీశ్ అమెకు నీటిని వృథా చేయరాదని సూచించాడు. దీంతో ఆమె భర్త అతడిపై దాడికి దిగాడు. బాధితుడు జగదీశ్ అత్తాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

గ్రేటర్ @ 38.2 డిగ్రీలు

సిటీబ్యూరో, మార్చి 31 (నమస్తే తెలంగాణ) : దక్షిణ, ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న కింది స్థాయి గాలుల ప్రభావంతో గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని మించి నమోదవుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38.2డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 25.3డిగ్రీలు, గాలిలో తేమ 24శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా దక్షిణ, ఆగ్నేయ దిశల నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో నగరంలో రాగల రెండు మూడు రోజులు రాత్రి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఇంటిని ఖాళీ చేసేందుకు రౌడీలతో దౌర్జన్యం

బంజారాహిల్స్, మార్చి 31 : అద్దెకు ఇచ్చిన ఇంటిని ఖాళీ చేసేందుకు రౌడీల సాయంతో దౌర్జన్యం చేసిన వ్యక్తులపై ఫిలింనగర్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఫిలింనగర్ రోడ్ నం.14లోని ప్లాట్ నం.67ఏ లో ఉన్న ఇంటిని రెడ్ నాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ లీజుకు తీసుకుంది. కాగా ఇటీవల ఇంటి యజమానులకు, లీజు దారులకు మధ్య వివాదం జరిగింది. న్యాయస్థానంలో సైతం కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కాగా శుక్రవారం రాత్రి సత్యనారాయణ అనే వ్యక్తితో పాటు సుమారు 20మంది రౌడీలు రెడ్‌నాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కార్యాలయంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి సీసీ కెమెరాలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ మేరకు శనివారం సంస్థ ప్రతినిధి శ్రీనివాస్‌రావు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా రంగంలోకి దిగిన పోలీసులు అక్కడకు చేరుకుని సత్యనారాయణ, ఇమ్రాన్ సాదిక్, షేక్ అహ్మద్, సొహైల్, జాఫర్, అబ్దుల్ రవూఫ్, సుల్తాన్, మచ్చేందర్ సింగ్, సత్తి సింగ్, కల్వేందర్ సింగ్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనుమానాస్పద స్థితితో వ్యక్తి మృతి

నందిగామ, మార్చి 31: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో జరిగింది. నందిగామ ఎస్సై గోపాల కృష్ణ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన జంగిలి భిక్షపతి (45) మద్యానికి బానిసై సమయానికి భోజనం కూడా చేసేవాడు కాదు. శనివారం రాత్రి మద్యం సేవించి ఇంట్లో మంచంపై పడుకున్నాడు. అర్ధరాత్రి మంచంపై నుంచి కింద పడి మృతి చెందాడని మృతుడి తమ్ముడు, కుటుంబ సభ్యులు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకొని భిక్షపతి శరీరంపై గాయాలు ఉన్నాయి. పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గంజాయి పట్టివేత

ఆదిబట్ల, మార్చి 31: గంజాయి తరలిస్తున్న బీహార్‌రాష్ట్రానికి చెందిన వకీల్ కుమార్, వెస్ట్ బెంగాల్‌కు చెందిన సబీర్‌గాజీ, కొఖాన్‌గాజీలను అరెస్ట్ చేసి రిమండ్‌కు తరలించిన ఘటన ఆదివారం ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వకీల్ కుమార్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. జితేందర్‌తో పాటు మరో వ్యక్తి సబీర్‌గాజీ, వకీల్‌కుమార్ నుంచి గంజాయి కొనుగోళు చేసేవారు. దానిని వారు తుర్కయాంజాల్ ప్రాంతంలో విక్రయించేవారు. నాదర్‌గుల్ ప్రాంతానికి చెందిన మరోవ్యక్తి కోకన్ ఈ ఇద్దరి నుంచి గంజాయిని కొనుగోళు చేసి అమ్మేవాడు. 15 రోజుల క్రితం జితేందర్ వద్ద 2.2 కేజీల గంజాయిని వకీల్‌కుమార్, సబీర్‌గాజీ కలిసి రూ.25వేలకు కేజీ చొప్పున కొనుగోలు చేసి 200గ్రాముల గంజాయిని తుర్కయాంజాల్‌లోని మస్కుటి దగ్గరలో ఉండే గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయించాడు. మిగిలిన 2 కేజీల గంజాయిని వకీల్‌కుమార్, సబీర్‌గాజీ కేజీ చొప్పున అమ్మడానికి నిల్చి ఉంచారు. రెండు రోజుల క్రితం కోకన్ అనే వ్యక్తి వకీల్‌కుమార్‌కు ఫోన్‌చేసి 4కేజీల గంజాయి కావాలని అడిగాడు. దీంతో వకీల్‌కుమార్ నావద్ద 1కేజీ గంజాయి ఉన్నది దానిని అమ్ముదామని వండర్‌లా వద్దకు రావాలని కోరాడు. దీంతో పక్కా సమాచారం అందుకున్న ఎస్ఐ రాజు తమ సిబ్బందితో అక్కడకు వెళ్లి వారిని పట్టుకున్నారు. వారినుంచి గంజాయితో పాటు 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐలు వెంకటేశ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

మూసాపేట, మార్చి 31 : ఇంట్లో పాల్ సీలింగ్ చేస్తుండగా కరెంట్‌షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎం.బీర్ బహదూర్(34) రాజీవ్‌గాంధీనగర్‌లో నివాసముంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం కైత్లాపూర్‌లో ఓ ఇంట్లో పాల్‌సీలింగ్ చేస్తుండగా కరెంట్ షాక్‌తో మృత్యువాత పడ్డారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జూబ్లీహిల్స్‌లో సినీ కార్మికుడి హత్య

బంజారాహిల్స్, మార్చి 31 : మద్యం మత్తులో స్నేహితుల మధ్య జరిగిన గొడవలో సినీ కార్మికుడు హత్యకు గురయ్యాడు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణానగర్‌లో నివాసముండే రాజు(35) సినిమా షూటింగ్స్ సెట్ వర్క్స్ విభాగంలో అసిస్టెంట్‌గా పని చేస్తుంటాడు. శనివారం రాత్రి 12గంటల ప్రాంతంలో తనతో పాటు పనిచేసే కొంత మంది వ్యక్తులతో కలిసి మద్యం సేవించిన రాజు జూబ్లీహిల్స్ రోడ్ నం.5లోని పెట్రోల్ బంక్ సమీపంలో ఫుట్‌పాత్‌పై హత్యకు గురయ్యాడు. ఆదివారం ఉదయం రాజు మృతదేహాన్ని గమనించిన స్థానికులు జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

విస్తృతంగా తనిఖీలు

రూ. 25.66లక్షల నగదు సీజ్

సిటీబ్యూరో, మార్చి 31 (నమస్తే తెలంగాణ) :ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.25.66 లక్షల నగదు, రూ.56.39 లక్షల విలువ గల ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు చెప్పారు. 2138 మంది వద్ద లైసెన్స్ ఉన్న ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు. 17,112 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకొని సీజ్ చేయగా నలుగురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎంసీసీ అమలులో భాగంగా ఇప్పటి వరకు 1545 వాల్ రైటింగ్, 5838 పోస్టర్లు, 6937 బ్యానర్లు, 5645 ఇతర మొత్తం 19,997 ప్రైవేట్ ఆస్తులకు సంబంధించి తొలగించినట్లు ఎన్నికల అధికారి చెప్పారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు

యువతి పట్ల అసభ్య ప్రవర్తన..

యువకుడు అరెస్టు

నేరేడ్‌మెట్, మార్చి 31 : యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిని అరెస్టు చేసిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం... ఓ యువతి ఈనెల 29న నేరేడ్‌మెట్ చౌరస్తా నుంచి డిఫెన్స్‌కాలనీ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా రామాలయం సమీపంలోకి రాగానే ఓ యువకుడు అడ్డుతగిలి అసభ్యకరంగా ప్రవర్తించాడు. అంతటితో ఆగకుండా యువతి సెల్‌ఫోన్ లాక్కొని పరారయ్యాడు. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు సప్తగిరి కాలనీకి చెందిన చింతమల్ల మహేందర్‌ను అరెస్టు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE



★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ।।కే।। 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా।। Gold ఫ్రీ. లి।। ఆఫర్: 7989909529. NT-320387

PLOT FOR BUY/SALE

★పెద్దంబర్‌పేట్, కోహెడ, పసుమాములు, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

FLAT FOR SALE

★Kukatpally Pragathi Nagar 2BHK Flats 50 Lakhs, 3BHK Flats 66 Lakhs, Occup: 25 Months Villas Dundigal ORR Exit 5. Rs. 1.20 Crores. Kamkole Sadashivpet Lemon Tree Resorts DTCP RERA Plots Bank Loans. Wanted Marketing Associates, Teams, Commission basis. Contact: 7416613247. NT-327857

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadi guda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

WANTED

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టి।।కాలర్; డే।।ఎంట్రీ; సె।।గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

CHANGE OF NAME

★I, T. VENU BABU alias TAKUR VENU BABU alias NEELA KANTAM VENU BABU, S/o NEELA KANTAM SHYAMLAL, R/o H.No. 12-187/1, Gandhi Nagar, Yadagirigutta, Yadadri-508115, Telangana, have changed my name as NEELA KANTAM VENU BABU. [NT-327989]

★I, SANTHOSHIBHAI THAGUR W/o: SANTOSH SINGH THAKUR R/o: 24-119 KAKATIYANAGAR, ROAD NO: 4, RAMACHANDRAPURAM, SANGAREDDY. My Name Changed as SANTOSHI THAKUR. For all future purpose. [NT-327989]

★I, BHAGAVANTHU R/o. H No. 9-111/51, Anjaneya Nagar Colony, Boduppal Muncipal Corporation, Medipally Mandal, Medchal Dist. 500092, Changed My Name As KOUKUNTLA BHAGAVANTHU S/o. K. Shankaraiah [NT-328957]

LOST

I, Durga Prasad Kodavali, S/o Kuppa Swamy, Flat 201, Sai Meenakshi Kuteer, CBCID Colony Main Road, Hydernagar Hyderabad- 500042, Lost my Passport, No.J2809354 Near Miyapur while travel. If found Pls Cont: 9985555781. Gift assured. [NT-327990]

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌